క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దోమకొండ: గ్రామాల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమకొండ ఎస్సై స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాల పట్ల సైతం ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

నామినేషన్‌ల స్వీకరణ

కామారెడ్డి టౌన్: కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్(క్రెడా) నూతన కమిటీ ఎన్నిక కోసం సోమవారం నామినేషన్‌లను స్వీకరించారు. అధ్యక్ష పదవికి లక్ష్మీనర్సింహగౌడ్, రాములు, కార్యదర్శి కోసం రాంచందర్, కోటేశ్వర్, రాజ్‌కుమార్, కోశాధికారి కోసం రాజలింగం, బాల్‌నర్సు, చంద్రంలు నామినేషన్‌లు వేశారు. ఈనెల 13న ఎన్నికలు జరుగుతాయని ప్రతినిధులు శ్రీధర్, బట్టురవి, శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు.

నియామకం



కామారెడ్డి టౌన్: జిల్లాకేంద్రంలో సోమవారం జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా చైర్మన్ మహిపాల్ జిల్లాలోని ఆయా మండలాల చైర్మన్, జనరల్ సెక్రటరీలను నియమించి, నియామకపత్రాలను అందజేశారు. జిల్లా వైస్ చైర్మన్ సందీప్, జనరల్ సెక్రెటరీ విజయభాస్కరరావు, నర్సింలు జాయింట్ సెక్రెటరీ రాజిరెడ్డి, కన్వీనర్ రవీందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ తేజశ్రీ, మీడియా కన్వీనర్ నారాయణ, మండల చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని వీక్లీమార్కెట్‌లో ఇటీవల జరిగిన ఉగాది ఉత్సవాలకు సరైన వసతులు కల్పించని మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సంగిమోహన్, లక్ష్మీనారాయణలు కోరారు. ఈమేరకు వారు సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీక్లీ మార్కెట్‌లో చెడిపోయిన సెంట్రల్ లైట్లకు మరమ్మతులు చేయించాలని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. దీంతో చీకటిలో ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించడంతో నిర్వాహకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంట్రల్ లైట్లు బిగించాలని కోరారు. బీఆర్‌ఎస్వీ పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎస్సై భూమయ్య సేవలు అమూల్యమైనవి



కామారెడ్డి క్రైం: 36ఏళ్ల పాటు పోలీసు శాఖలో పని చేసి పదవీ విరమణ పొందిన ఎస్సై భూమయ్య సేవలు అమూల్యమైనవని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పదవీ విరమణ పొందిన ఎస్సై భూమయ్య దంపతులను ఎస్పీ సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్సై భూమయ్య ఉమ్మడి జిల్లాలో 1989 బ్యాచ్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి ఇప్పటివరకు ఎలాంటి రిమార్క్‌లు లేకుండా ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబంతో సంతోషంగా గడపాలనీ, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. పలువురు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

చుక్కాపూర్‌లో సన్న బియ్యం పంపిణీ



మాచారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సోమవారం చుక్కాపూర్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్, నరేష్, నర్సింలు, సురేష్, రమేష్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.






బాన్సువాడలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాల్‌రాజ్.. ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు..కామారెడ్డిలో షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న గంప కృష్ణ.. నస్రుల్లాబాద్‌లో ముస్లింలు..

ఘనంగా ఈద్ ఉల్ ఫితర్



భిక్కనూరులో..



కోనాపూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా ముస్లింలు సోమవారం రంజాన్ ఈద్–ఉల్–ఫితర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ విశిష్టతను మతపెద్దలు చదివి వినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇళ్లల్లో కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు. పండుగ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



దేవునిపల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మద్నూర్‌లో...



దోమకొండలో..




బోర్లం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు.. నిజాంసాగర్‌లో..



బిచ్కుందలో..



పిట్లంలో..



కాస్లాబాద్ గ్రామంలో..



రాజంపేటలో..



ఎల్లారెడ్డిలో..



అడ్లూర్ ఎల్లారెడ్డిలో..



తాడ్వాయిలో..



గాంధారిలో..



లింగంపేటలో..



కామారెడ్డిలో షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, ఎస్పీ, కాంగ్రెస్ నాయకులు

పలు గ్రామాల్లో కొనసాగిన ఉగాది ఉత్సవాలు



కోనాపూర్‌లో ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామస్తులు.. చిన్నదేమి గ్రామంలో..



తాడ్వాయిలో..

తాడ్వాయి/రాజంపేట/బాన్సువాడ రూరల్/ఎల్లారెడ్డి/నిజాంసాగర్: జిల్లాలోని పలు గ్రామాల్లో సోమవారం రెండోరోజు ఉగాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. తాడ్వాయి మండల కేంద్రంతోపాటు బ్రాహ్మణపల్లి, బ్రహ్మాజివాడి, నందివాడ, చిన్నదేమి తదితర గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాల చుట్టు ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. కొంతమంది ట్రాక్టర్లు, చిన్నారులు చిన్న, చిన్న బండ్లను తయారు చేసి, ఆలయాల చుట్టు ప్రదర్శన చేశారు. రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో కోలాటం ప్రదర్శన, ఎడ్లబండ్ల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో ఉగాది మరుసటి రోజు ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా నల్లపోచమ్మ జాతర నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామంలో ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు గ్రామస్తులు బోనాలతో శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో నల్లపోచమ్మ బోనాల ఉత్సవం నిర్వహించారు. సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భజన కీర్తనలు ఆలపించారు.



బస్వన్నపల్లిలో కోలాటం ఆడుతున్న గ్రామస్తులు



రామేశ్వర్‌పల్లిలో..




రుద్రారంలో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు.. కొమలంచ గ్రామంలో..



తిర్మన్‌పల్లిలో భజనలు నిర్వహిస్తున్న ప్రజలు

ఆధ్యాత్మికం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



భిక్కనూరు సిద్దరామేశ్వరాలయంలో భక్తులు

భిక్కనూరు: మండలకేంద్రంలోని సిద్దరామేశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. తెలుగు సంవత్సరం తొలి సోమవారం సందర్భంగా భక్తులు వేకువజామునే ఆలయానికి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అలాగే మండలకేంద్రం సమీపంలోని లొంకపెరుమాండ్ల ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు శ్రీరామ ఉత్సవం

కామారెడ్డి అర్బన్: విశ్వహిందూ పరిషత్ నగర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1న మంగళవారం సాయంత్రం 7గంటలకు ఆర్‌బీ నగర్ కాలనీలోని ఇష్టకార్య సిద్ధి హనుమాన్ ఆలయంలో శ్రీరామ ఉత్సవం, సత్సంగం నిర్వహించనున్నట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు నిత్యానందం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపటి నుంచి రాజరాజేశ్వర ఆలయ వార్షికోత్సవాలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని వజ్జపల్లి గ్రామంలో బుధవారం నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలు ఈనెల 4వరకు కొనసాగుతాయిని, ప్రతిరోజు ఉదయం ఒగ్గుకథ కార్యక్రమం ఉంటుందని, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

6న రామ్‌లల్లా క్షేత్ర నిర్మాణానికి శంకుస్థాపన

కామారెడ్డి అర్బన్: జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలోగల వైఎస్ కాలనీలో ఈనెల 6న ఆదివారం ఉదయం దక్షిణ భారత రామ్‌లల్లా క్షేత్ర గర్భగుడి నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నట్లు క్షేత్ర కార్యదర్శి సుజిత్‌కుమార్, రామ్‌దారి అఖాడ పీఠాధిపతి వేదయోగి మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం బాలరాముల జన్మదినోత్సవం, సీతారాముల వారి కల్యాణం, అన్నదానం ఉంటుందని అన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలకేంద్రం గోపాల్‌పేటలోని నల్లపోచమ్మ ఆలయంలో సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేయించానన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రూ.25కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు వేయిస్తున్నామన్నారు. నాయకులు శ్రీధర్‌గౌడ్, రాంచందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాంగౌడ్, లక్ష్మణ్, కిష్టయ్య, పర్వతరావు, నర్సింహారెడ్డి, గులామ్, మహేష్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఆహ్వాన పత్రిక అందజేత

గోపాల్‌పేటలోని కోదండ రామాలయంలో ఈ నెల 6న నిర్వహించనున్న శ్రీ రామనవమి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ ధర్మకర్త అంజయ్య సోమవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శెట్పల్లి గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ప్రారంభించారు. నాయకులు అట్టెం శ్రీను, నగేష్, రాజు, బైరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వరికోతలు..



బాన్సువాడ రూరల్: మండలంలోని రాంపూర్, పోచారం, ఇబ్రాహింపేట్, బోర్లం, తిర్మలాపూర్ తదితర గ్రామాల్లో వరికోతలు ఊపందుకున్నాయి. పంటనూర్పిడి చేసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపై ఆరబెడుతుండటంతో ఎక్కడ చూసిన వరి కుప్పలు దర్శన మిస్తున్నాయి. అధికారికంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ వరుసగా పండుగ సెలువులు రావడంతో ఏప్రిల్ 1నుంచి కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి.

ఆకట్టుకుంటున్న వీధినాటక ప్రదర్శన



బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కొమురువెల్లి మల్లన్న నాటక ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. నాటక ప్రదర్శనలో భాగంగా ప్రతిరోజు గ్రామంలో భజన కార్యక్రమం చేపడుతున్నారు. కొంకిసాయిలు, సాలె గంగాధర్, మంద సంజీవులు, గూన్ల సాయిలు, మాడ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

లోకసభ మాజీ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే

నిజాంసాగర్(జుక్కల్): ఢిల్లీలో సోమవారం లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చేవేళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్‌భరత్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



మాచారెడ్డి: మండల కేంద్రానికి చెందిన గుండ్లపల్లి నాగరాజు(50) అనే ఫొటోగ్రాఫర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం బాధిత కుటుంబానికి తోటి ఫొటోగ్రాఫర్లు రూ. 50వేలు అందజేశారు. ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షుడు బానోత్ బాగు, కార్యదర్శి రంజిత్, ప్రతినిధులు మల్కగిరి ఆంజనేయులు, శివ, వెంకటేష్, నవీన్, అంజి, మోహన్, రవి, సుభాష్ పాల్గొన్నారు.

‘బీసీ పోరు గర్జన సభ’కు తరలిన నాయకులు



కామారెడ్డి టౌన్: ఢిల్లీలో ఈనెల 2న జరిగే బీసీల పోరు గర్జన సభకు సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి జిల్లా బీసీ సంఘాల నాయకులు తరలివెళ్లారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సభ ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. నీల నాగరాజు, సాప శివరాములు, వనం గంగాధర్, ఉప్పునూతుల నాగరాజ్‌గౌడ్, భూమన్న, మోహనాచారి, రాజయ్య, లింగమాచారి, రవి, కొత్తపల్లి మల్లన్న, విఠల్, ఎల్లన్న తదితరులున్నారు.

బేడబుడగ జంగం బోర్డు ఆవిష్కరణ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని నందివాడ గ్రామంలో సోమవారం బేడబుడగ జంగం బోర్డును ఆ కులం నాయకులు ఆవిష్కరించారు. సాయిలు, తిరుపతి, పోచయ్య, వెంకట్, పరుశరాం, నారాయణ, రాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజే కరెంట్ రీడింగ్ తీయాలి

కామారెడ్డి అర్బన్: గృహజ్యోతి జీరో బిల్లు రీడింగ్ ఏప్రిల్ 1న తీయాలని వినియోగదారులు కోరుతున్నారు. గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లు వస్తుండగా మార్చి నెల వేసవి తీవ్రత, 31 రోజుల కావడంతో రెండు వందల యూనిట్లు దాటి బిల్లు వచ్చే అవకాశం ఉందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. దీంతో మంగళవారం రీడింగ్ తీస్తే కనీసం ఐదారు యూనిట్లు తక్కువ వచ్చే అవకాశం ఉంటుందని, ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని కాలోజివాడి గ్రామంలో ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గైని శివాజీ,జగ్గనర్సయ్య, హన్మండ్లు, వెంకట్‌రెడ్డి, రవి, ప్రశాంత్, రాజయ్య, స్వామి, లింగం, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: ఎం. శ్రీనివాస్ : 9704490298
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899